

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 9012 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.190 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎస్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం99.786 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడొద్దు

**- అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం**



**నెల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త- వైద్యం** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యనందించేలా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సిటీ నియోజకవర్గంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ డివిజన్లోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ స్కూల్తో పాటు 14వ డివిజన్లోని మల్లెల సంజీవయ్య స్కూల్ ఆధునీకరణ పనులపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి పరిశీలించారు. అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల ఆధునీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీఆర్ మున్సిపల్ హైస్కూల్ కంటే మెరుగైన మౌలిక వసతులు ఉండాలన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. తాను తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తుంటానని పనులలో జాప్యం నిర్లక్ష్యం సహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, 14వ డివిజన్ కార్పొరేటర్ కర్రం ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి మల్లి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



**కోవూరు, నవంబర్ 12 ప్రభాతవార్త : రాష్ట్రంలో** 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న 3 లక్షల ఇళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారని, పేదల సొంతి కల నెరవేరడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ రైల్వే ట్రాక్ వద్ద నున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాల లేఅవుట్‌లో నూతనంగా పూర్తి చేసిన పేదల ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్‌తో పాటు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 19678 ఇళ్లను బుధవారం ప్రారంభించడం జరిగిందని, ఇందులో భాగంగా ఈ లేఅవుట్‌లో 38 గృహాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అదేవిధంగా పీఎంఏవై 2.0 ద్వారా అర్హులైన పేదలందరికీ నూతనంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 2838 మంది అర్హులైన పేదలకు నూతన గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు సొంత ఇళ్లు లేని పేదలందరూ వారి వారి సచివాలయాల్లో సంప్రదించి హౌసింగ్ వెబ్‌సైట్‌లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకుని తమ సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలన్నారు. అంతకుముందు కలెక్టర్ లేఅవుట్‌లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పలు గృహాల లబ్ధిదారులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూష, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, రమేష్ యాదవ్, ఆవుల వాసు, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ దిలీప్‌కుమార్, తదితరులు ఉన్నారు.



## వ్యవస్థలను నిర్వీర్యం చేయడం బాబు నైజం

**- మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను అడ్డుకుంటాం**

**- మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి**




**ఆత్మకూరు, నవంబరు 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలకు వ్యవసాయం, విద్య, వైద్యం అందించాలనే సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిలు తీవ్ర కృషి చేశారు. అయితే రాష్ట్ర చరిత్రలోనే అత్యధికకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు మాత్రం ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా పాలన సాగిస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ ను నిరసిస్తూ వైసిపి అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఆత్మకూరు పట్టణంలో బుధవారం ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించారు. తొలుత బస్టాండు సెంటర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ గా ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకొని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మీడియా తో మాట్లాడుతూ వైద్యవిద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పిపిపి ద్వారా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేదలకు వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో జగన్మోహన్‌రెడ్డి 17మెడికల్ కళాశాలలను నతీసుకువచ్చాని అందులో 5 నిర్మాణాలు పూర్తి కాగా వాటిలో 5కళాశాలల్లో అడ్మిషన్లు కూడాజరుగుతున్నాయన్నారు. పులివెందుల, పాడేరు మెడికల్ కళాశాలల పనులు కూడా పూర్తి కాగా నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 2024-25 వాటిలో తరగతులు కూడా ప్రారంభం కావాల్సి ఉందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 50ఎకరాల విస్తీర్ణంలో ఉండే మెడికల్ కళాశాలలను ఎకరా 100రూపాయలకే ప్రవేటుకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారన్నారు. ఇదే జరిగితే 10మెడికల్ కళాశాలలను అప్పనంగా తమ వారకిఇ కట్టబెట్టేలా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను పూర్తిగా 5వేల కోట్లు వ్యయం చేస్తే చాలని, ప్రభుత్వం ఆదిశలో ఆలోచన చేయకుండా పిపిపి పేరుతో ప్రవేటీకరణ పై ఏకపక్ష నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో గోవా, ఉత్తరాఖండ్, ప్రభుత్వాలు మెడికల్ కళాశాలలను పిపి విధానం గురించి ఆలోచన చేసినా తీవ్ర ప్రజా వ్యతిరేక విధానం వలన వెనక్కు తగ్గాయని ప్రస్తుతం మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా వెనక్కు తగ్గేంతవరకు ప్రజలతో కలిసి పోరాటాలు ముమ్మరంగా సాగిస్తామన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి ప్రజా ఉద్యమం చేపట్టిందని, నుంచి మండల స్థాయికి అనంతరం నియోజకరవర్గ స్థాయికి , జిల్లా, రాష్ట్ర స్థాయికి కార్యక్రమాలను కొనసాగిస్తామని దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రభుత్వం మెడికల్ కళా:శాలల ప్రవేటీకరణ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని , అన్ని మెడికల్ కళాశాలల పనులు పూర్తిచేసి పేద పిల్లలకు వైద్యవిద్యను, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విక్రమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అన్ని మండలాల వైసిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా కళ్లు తెరవాలి

**- ఆయనకు భగవంతుడు మంచి బుద్ధిని ప్రసాదించాలి**






**కావలి, నవంబర్ 12, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ కోటిసంతకాల కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగిందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కళ్ళు తెరిచి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకునే విధంగా భగవంతుడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపం నుండి ఉదయగిరి బ్రిడ్జి వరకు అక్కడి నుండి ఆర్.డి ఓ కార్యాలయం వరకు నిరసన నినాదాలతో భారీ ర్యాలీని చేపట్టడం జరిగింది. ఈ ర్యాలీలో భారీస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మైక్ లు వాడరాదని వన్ టౌన్ సిఐ ఫిరోజ్ అడ్డుకొనగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఉగ్రరూపుడై ఎంత మందిని అరెస్టు చేసుకుంటారో చేసుకోండి అన్నిటికి సిద్ధంగా ఉన్నామని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం నందు డిఏఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడారు పేద విద్యార్థులకు వైద్య విద్యను, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ వారి సొంత వ్యక్తులకు ధారాధత్యం చేయడానికి ఈ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నందున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలందరూ చదువుకోవాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పెట్టడం జరిగిందని తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పేద విద్యార్థులకు ఇచ్చే ఆస్తి చదువు అని నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చడమే కాకుండా పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలనే సంకల్పంతో 8 వేల కోట్ల రూపాయలు కేటాయించి మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అందులో కొన్ని మెడికల్ కళాశాలలు పూర్తి ప్రారంభించడం కూడా జరిగిందన్నారు. ఇంక 4వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే మిగిలిన మెడికల్ కళాశాలలు పూర్తవుతాయని తెలియజేశారు. ఈ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు సమంజసమని తెలియజేశారు. ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తే మరి ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ సంస్థలు కూడా ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో జరిగేందుకు సహకరించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ధనుంజయ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్. నాయబ్ రసూల్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరసన హోరుతో మార్మోగిన నెల్లూరు నగరం

**- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నగరంలో ఎగసిన ఉద్యమ పోరు**

**- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో దిగ్విజయంగా సాగిన నిరసన ర్యాలీ**

**- తరలివచ్చి నిరసన తెలియజేసిన విద్యార్థి, యువజన విభాగం నేతలు**

**- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కలెక్టరేట్ వరకు మారుమోగిన నినాదాలు**





**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 12, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో బుధవారం నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ పోరు కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలతో పాటుగా యువజన, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విఆర్‌సి కూడలి నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ కలెక్టరేట్ వరకు జన ప్రభంజనంలా సాగింది. మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన విద్యార్థి విభాగాల నేతల చేసిన నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం మారుమోగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసిమెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని ప్రభుత్వానికి తమ అభ్యర్థనను తెలియజేయాలని కోరుతూ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభం అయ్యేవరకు కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే వైసిపి ప్రభుత్వంలో ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారిదన్నారు. అయా కళాశాలలకు కేంద్రం నుంచి అన్ని అనుమతులు తీసుకువచ్చి ప్రారంభించే క్రమంలో మూడు దశల్లో పూర్తి చేసి ప్రజలకు అందించాలని నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగా మొదటి దశలో కళాశాలలు పూర్తిచేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన కళాశాలలను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఈరోజు అవేమీ పట్టవు అన్నట్టుగా ప్రైవేటు వ్యక్తులకు ఆ కళాశాలలను అప్పగించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు ఈ మెడికల్ కళాశాలలన్నిటిని వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులకు అప్పనంగా కారు చౌకగా కట్టబెట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా ఈరోజు 175 నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీలు చేపట్టి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకునే దిశగా అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో జరిగిన ఉద్యమ పోరు కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలియజేయడం చూస్తుంటే ప్రజల్లో ఈ ఉద్యమానికి లభిస్తున్న స్పందన అర్థమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైజాగ్ వెళ్లిన కలెక్టర్ శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 12, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల విశాఖపట్నం వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు విశాఖపట్నంలో పెట్టుబడుల ఆకర్షణ సమిట్ (సిఐఐ పార్టనర్ సమిట్)లో కలెక్టర్ పాల్గొంటారు.

## వేడుకగా టిడిపి కమిటీల ప్రమాణస్వీకారం



**అనంతసాగరం, నవంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో బుధవారం మండలాధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన తెలుగుదేశంపార్టీ మండల , క్లస్టర్‌స్థాయి, యూనిట్స్ , గ్రామ, బూత్‌స్థాయి కార్యవర్గ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ముందుగా స్థానిక నేతలు టిడిపి జెండాను ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాలనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధ్యులందరూ క్రమశిక్షణతో ప్రజాసేవ భావంతో నిస్వార్థంగా పార్టీ ఉజ్వల భవితకోసం తమ కర్తవ్యాన్ని , విధులను బాధ్యతగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. తమను గుర్తించి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ,ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఈసందర్భంగా ఎంపికైన నేతలంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఉప్పల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, ట్రెజరర్ కాసా సుబ్బారెడ్డి, మండల నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ది గ్లోబల్ క్లాస్‌రూం అవార్డును అందుకున్న నేతాజీ సుబ్బారెడ్డి



**నెల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త-విద్య :** దుబాయ్‌దేశంలోని వరల్డ్‌ట్రేడ్ సెంటర్ లో బుధవారం నిర్వహించిన ఫ్యూచర్ ఈడిదుబాయ్=2025 కారర్యక్రమంలో ఫిన్‌లాండ్ దేశం ఎడ్యుకేషన్ అంబాసిడర్ అను చేతులమీదుగా ది గ్లోబల్ క్లాస్‌రూమ్ అవార్డును నేతాజీ ఎమ్మెసార్ ఫైలెట్ హైస్కూల్ అధినేత ఎంవి.సుబ్బారెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతఉ ప్రపచం నలుమూలలనుండి 100 దేశాలకు నుండి విద్యారంగ నిపుణులు 500మందికిపైగా వక్తలు పాల్గొన్న ఈ సదస్సుల్లో మన దేశం నుండి అందులో ఆంధ్రానుండి తాను ఈ సదస్సులో పాల్గొనటం అవార్డును స్వీకరిచంటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జునపురంలో సోమిరెడ్డి

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**తోటపల్లి గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలంలోని మల్లికార్జునపురం గ్రామంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం. ఎస్టీ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. సెల్ కంపెనీ ఆధ్వర్యంలో సుమారుగా 130 లక్షలతో 280 గిరిజన కుటుంబాలకు ఆరోగ్యం, స్వయం ఉపాధి పథకాలు, మౌలిక వసతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆ సంస్థ ద్వారా ఇప్పటివరకు నియోజకవర్గంలో 14 వాటర్ ప్లాంట్లు, 180 సోలార్ లైట్లు, ఆరోగ్య కేంద్రం, 3 కోట్లతో వసతి గృహాలు, 8-9 తరగతుల బాలికలకు 1900 సైకిళ్లు అందజేసినట్లు తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆధార్ కేంద్రాల ద్వారా 3000 గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేసినట్లు వివరించారు. రెండు వాటర్ ట్యాంకుల ప్రారంభం, శివాలయ భూమిపూజ, పంచాయితీ భవన శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. టిడిపి మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోడూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణయ్య. జీవరత్నం. ముత్యాల శ్రీనివాసులు, మొగలికుంట పోతన. చింతా సీతారామయ్య, సుధీర్, మాగుంట రమణారెడ్డి, చింతా సుమన్. కోడూరు నీటి సంఘ అధ్యక్షులు బాబు నాయుడు. అనీల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవి విగ్రహ మండపానికి 'కంచి' విరాళం



**మర్రిపాడు, నవంబరు12ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని డిసిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1నుంచి 5వ తరగతి విద్యార్థుల కు నిత్య అన్నదాత, శ్రీ సాంబశివా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి బుధవారం నోట్‌పుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు శ్రీసరస్వతీదేవి విగ్రహానికి మండపం ఏర్పాటు చేయాలని కోరగా పరమేశ్వర్‌రెడ్డి స్పందించి వారికి 75వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ కంచిపరమేశ్వరరెడ్డి ప్రజలకు చేస్తున్న సేవలు అమోఘమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పొగాకు 1కేజీ గరిష్ఠధర రూ.350లు



**కందుకూరు నవంబర్ 12, ప్రభాతవార్త** పట్టణంలోని కనిగిరి రోడ్డులో గల 26వ పొగాకు బోర్డు వేలం కేంద్రం నుంచి బుధవారం క్రయవిక్రయాలు జరిగాయి. పొగాకు కిలో గరిష్ట ధర రూ.350లు పలికింది. ఆగ్రహారం క్లస్టర్ పరిధిలో నిచెన్నుపాడు, కోటపాడు, రాజోలుపాడుల నుంచి 1386 పొగాకు బేళ్లను రైతులు విక్రయించారు. ఇందులో 1055 భేళ్ళులను ఆయా పోకు కంపెనీల ప్రతినిధులు కొనుగోలు చేశారని ఇన్చార్జి ఏఎస్ శివకుమార్ తెలిపారు. వివిద కారణాల వలన ఎన్ఎస్ 51, ఎన్ బి 168, ఆర్ఆర్ 94, సి ఆర్ 8 బేళ్లను తిరస్కరింధామని ఆయన చెప్పారు. తిరిగి సరియైన రీతిలో అమ్మకాలుకు నుమతిస్తామని ఆయన వివరించారు. కాగా గరిష్టధర రూ.350, కనిష్ట ధర రూ.60లు, సరాసరి ధర రూ.242.51లు గా ఉందని శివకుమార్ తెలియజేశారు.

## చేజర్లలలో తెలుగుదేశం పార్టీ కమీటిల ప్రమాణ స్వీకారం





**చేజర్ల నవంబర్ 12 ప్రభాతవార్త** చేజర్ల మండలంలో నూతనంగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ కమీటిలు బుధవారం సాయి కళ్యాణ మండపంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మొదటగా తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల క్లస్టర్ స్థాయి యూనిట్ స్థాయి ,గ్రామస్థాయి బూత్‌స్థాయి కార్యవర్గ కమీటిలు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆశీయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో నిస్వార్థంగా విధులను భాధ్యతగా స్వీకరించాలని తెలియజేశారు. టిడిపి మండలాధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ ,తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు మాజీ ఎంపిపిలు అన్నలూరు శ్రీని వాసులు నాయుడు,రావి పెంచలరెడ్డి, కొమ్మి సిద్దుల నాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తలపనేని జయం తుల్‌నాయుడు, రావిలక్ష్మీనరసారెడ్డి, సొసైటీ అధ్యక్షులు బొదల్ల వీరరాఘవరెడ్డి, మోదేపల్లి పెంచలనా యుడు, చీర్ల వెంకటేశ్వర్లు,గోనుగుంట రాంబాబు, అచ్చాన నారాయణరెడ్డి తదితర నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరికి శాశ్వత గృహాలు నిర్మిస్తాం



**మనుబోలు నవంబర్ 12 ప్రభాతవార్త** ప్రధానమంత్రి ఆవాస్ యోజన- గ్రామీన్ పథకం ద్వారా అందరికి శాశ్వత గృహాలు అందజేస్తామని హౌసింగ్ ఏఈ శరత్ బాబు తెలిపారు. బుధవారం మండలంలోని అక్కంపేట గిరిజన కాలనీలో గృహల నిర్మాణాల కోసం సర్వే చేశారు. ఇళ్ళు లేని గిరిజనులను గుర్తించి వారికి గృహాలు నిర్మిస్తామన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు నవంబర్ నెలాఖరు వరకు గడువును పెంచారన్నారు. లబ్దిదారుడు ఆదార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా జెరాక్స్. బాజ్ కార్ట్ జెరాక్స్ కాపీలను జతపరచాలన్నారు. లబ్దిదారుల వివరాలను అన్‌లైన్‌లో నమోదు పరచి గృహాలను మంజూరు చేయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజా,టిడిపి నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, అమీర్‌బాషా, కోదండరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## గుర్రపుడెక్క తొలగింపు



**కలువాయి నవంబర్ 12 ప్రభాతవార్త** కలువాయి సారవ నుండి పెన్నానది వరకు వెళ్ళే మార్గంలో దట్టంగా అల్లుకుపొయిన గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చల్లా రఘురాంరెడ్డి, ఆద్వర్యంలో కలువాయి నీటి సంఘం అధ్యక్షులు చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి పనులను ప్రాంభించారు. వరి సాగు పంటకు పనులను చేపట్టే క్రమంలో త్వరలో నీటిని విడుదల చేయనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా ఆదేశాల మేరకు త్వరితగతిన పనులను నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఏళ్ల తరబడి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్కను తొలగించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## 2029నాటికి ఇల్లు లేని వారంటూ ఉండకూడదు



**వలేటివారిపాలెం నవంబర్ 12, ప్రభాతవార్త** అర్హులందరికి ఇంటి సౌకర్యం కల్పించనున్నట్లు స్థానిక ఎంపీడీవో వై శంకరరావు తెలిపారు.2029నాటికి ఇల్లు లేని వారంటూ ఉండకూడదని ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. ఇందులోబాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో 3,00,192 కొత్త ఇళ్ల పంపిణీ నేడు ప్రారం బించినట్లు ఎండీవో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్బన్‌లో 2.3లక్షలు, రూరల్‌లో 65,292ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరం ఆసక్తి అర్హతగల వారు ఆయా సచివాలయాలను సంప్ర దించాలని ఎంపీడీవో శంకరరావు సూచించారు.

### చంద్రబాబు మెడెలు వంచి మెడికల్ కళాశాలను సాధించుకుంటాం-

### మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**వెంకటాచలం నవంబర్ 12 ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడు మెడెలు వంచి మెడికల్ కళాశాలను సాధించే వరకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో తమ పోరాటం ఆగదని రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన వెంకటా చలంలో మెడికల్ కళాశాలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. సర్వేపల్లి రోడ్డు వద్ద నుంచి అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు నాయకులు ర్యాలీగా తాసిల్దార్ ఆఫీస్ వరకు చేరుకున్నారు. వెంకటాచలం తాసిల్దార్ కు మెడికల్ కళాశాలకు వ్యతిరేకంగా వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మెడికల్ కళాశాలను ప్రైవేటుకరణ చేయాలని జగన్మోహన్ రెడ్డి ఆయాములో మంజూరు చేసిన 17 మెలికల్ కళాశాలలో ఏడు కళాశాల పూర్తికాగా, పది మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడానికి పూనుకోవటం దారుణం అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా పేదలకు వైద్యం దూరం కాకూడదని ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 60000 సంతకాలకు గాను ఇప్పటికే లక్ష సంతకాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో, కార్యక్రమాలు నిర్వహించి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా టిడిపి ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతతో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరుగుతుందన్నారు. మెడికల్ కళాశాలలకు అనుమతి పొందిన పులివెందుల మెడికల్ కళాశాలను చంద్రబాబు ప్రభుత్వం కక్ష పూరితంగా మూసివేసే ప్రయత్నం చేస్తున్నాం"న్నారు.చంద్రబాబు సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు.నియంత పాలన సాగిస్తున్న పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.వైయస్సార్సీపీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల అవకాశాల కోసం సంక్షేమమం కోసం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు ఎం.వెంకటశేషయ్య,ముత్తుకూరు వైసీపీ నాయకులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి మనుబోలు మండల కన్వీనర్ రామ్‌గోపాల్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలోని ఉపాధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలిలో జరుగు జగన్నాథ రథయాత్రను జయప్రదం చేయాలి



**కావలి, నవంబర్ 12, ప్రభాతవార్త:** డిసెంబర్ 13వ తేదీ శనివారం కావలి పట్టణంలో జరుగు జగన్నాథ రథ యాత్రను జయప్రదం చేయాలని నెల్లూరు ఇస్కాన్ టెంపుల్ ఇంచార్జ్ సుఖదేవ్ స్వామి కోరారు. కావలి పట్టణంలోని ఇస్కాన్ టెంపుల్ నందు బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నెల్లూరు ఇస్కాన్ టెంపుల్ ఇన్చార్జ్ సుఖదేవ్ స్వామి, కావలి నియోజకవర్గం ఇంచార్జ్ చంద్రశేఖర్ దాస్ లు మాట్లాడారు జగన్నాథ రథయాత్ర పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ రథయాత్ర పట్టణంలోని సత్యనారాయణ స్వామి గుడి వద్ద నుండి ప్రారంభమై ట్రంకు రోడ్డు మీదుగా ఏఎం బేకరీ సెంటర్, ఫైర్ ఆఫీస్ రోడ్డు,కోఆపరేటివ్ కాలనీ, క్రిస్టియన్ పేట మెయిన్ రోడ్డు,విష్ణాలయం వీధి,పోలేరమ్మ అరుగు, కృష్ణుడు బొమ్మ సెంటర్, ఐదు లాంతర్ల సెంటర్ జండా చెట్టు మీదుగా వెళ్లి దొడ్ల మనోహర్ రెడ్డి నారాయణ కళ్యాణ మండపం వద్ద రథయాత్ర ముగియనున్నదని తెలియజేశారు ఇస్కాన్ స్వాములు ముఖ్య అతిథులుగా పాల్గొని సందేశాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. భక్తులందరికీ విందు భోజనం, ప్రసాదములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రథయాత్రకు విద్యుత్,పూల అలంకారములు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రథయాత్ర మార్గమంతా ప్రసాదం ప్యాకెట్లు వితరణ,రథానికి ముందు రంగువల్లులు, కోలాట భజన బృందాలు, వేషధారణలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కావలి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్రను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సురేష్ ప్రభు,రథయాత్ర కమిటీ సభ్యులు నల్లూరు రవికుమార్,అంకినపల్లి రమేష్ రెడ్డి,కానుబోయిన గోపికృష్ణ, కన్నంరెడ్డి హరిప్రసాద్ రెడ్డి, గుణపాటి సురేష్ రెడ్డి, ఎం.మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 58.320 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),నవంబరు12ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో బుదవారం ఉదయం నాటికి 58.320 టీయంసీల నీటి మట్టం నమోదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం హెడ్ రెగ్యులేటర్ ద్వారా 730 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 50 క్యూసెక్కులు,లోలేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు,ల చొప్పున మొత్తం 820 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## టిడిపికి పూర్వవైభవం తెస్తాను



**సీతారామపురం నవంబర్ 12 ప్రభాతవార్త** మండల తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొని వస్తానని నూతన మండల కన్వీనర్ చింతల ఎను తెలిపారు. బుధవారం కన్వీనర్గా బాధ్యతలు చేపట్టిన చింతల శ్రీను బస్టాండ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో భారీగా ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.బస్టాండ్ కూడలిలో బాణా సంచా పేల్చారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ చింతల శ్రీను మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ కంచుకోటగా సీతారామపురం మండలాన్ని నిలబెడతానానిని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్‌పిటిసి,ఎంటిసి సర్పంచ్‌లు తెలుగుదేశం పార్టీ గెలుచుకుంటుందని తెలిపారు. టిడిపి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తానని కులాలకు అతీతంగా అన్ని కులాల వారిని కలుపుకొని పోయి మండలంలో టిడిపి పార్టీ బలమైన శక్తి ఎదగేలా శక్తిగా చేస్తానని అన్నారు. ఇందుకు మండలంలోని టిడిపినాయకులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిరసిస్తూ సంఘీభావం తెలిపిన మండల వైసిపి నాయకులు



**ముత్తుకూరు, నవంబర్ 12, ప్రభాతవార్త** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ఆధ్వర్యంలో వెంకటాచలంలో జరిగిన మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకత ర్యాలీని మండలంలోని 20 పంచాయితీ నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.పంటపాల్యెం సర్పంచ్ ఆలపాక శీనయ్య మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముత్తుకూరు మండలంలో విజయవంతం చేసామన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బ్రహ్మానందం, చెంగారెడ్డి, డిలిప్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి:

### ఆనం విజయకుమార్‌రెడ్డి



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 12, ప్రభాతవార్త** మెడికల్ కళాశాలల ప్రైవే టీకరణను ఆపాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. పీపీపీ విధానం సరైంది కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు రూరల్ నియోజకవర్గంలో ఆ పార్టీ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వరకు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ఎంఆర్ఓ కృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆనం విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న నెల్లూరులోని పండ్ల మార్కెట్లో మౌలిక వసతుల అభివృద్ధి పనుల శంకుస్థాపనలు



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 12 ప్రభాతవార్త** నెల్లూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న పండ్ల మార్కెట్లో మౌలిక వస్తువుల కల్పనకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 15వ తేదీ ఉదయం 10గంటలకు జరగనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమ ఏర్పాట్లను టీడీపీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిదర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. అస్తవ్యస్తంగా ఉన్న మార్కెట్లో రోడ్లు, మంచినీటి కల్పన, పారిశుధ్య నిర్వహణకు అవసర మైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నారు. 15న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, మార్కెటింగ్ శాఖ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులు విద్యుత్ రాయితీ కొరకు దరఖాస్తు చేసుకోండి



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 12, ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశానుసారం ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని నెల్లూరు ఆర్డీవో ఎన్ఎస్ అనూష తెలిపారు. నెల్లూరులోని తన ఛాంబర్లో బుధవారం ఆమె వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఆక్వా రైతులు టారీఫ్/ టాక్స్ నుండి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వం నిర్ణయం ప్రకారం రాయితీని ప్రకటించామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి అథారిటీ చట్టం 2020 ప్రకారం 20 అక్టోబర్ 2025 లోపు అనుమతులు పొందాల్సిందిగా తెలియజేశారు. రాయితీని ఆశిస్తున్న రైతులు సచివాలయాలలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ ఆక్వా అథారిటి ఎస్‌డీఎల్‌సీ కమిటీ, తహసీల్దార్‌లు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు ఇది

### - నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త -వైద్యం** నేడు పేదవాడి సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజని, ప్రతి ఒక్కరికి సొంతిళ్ళు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ కొనియాడారు. 3 లక్షల గృహ ప్రవేశాలు మహా కార్యక్రమాన్ని ఆయన స్వాగతిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టి వల్ల కేవలం 16 నెలల్లోని 3 లక్షల ఇళ్ల పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ద ప్రతిపాదికన పూర్తి చేసి పేదలకు అందించనున్నామని తెలిపారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు రెండు సెంట్లు భూమిని ఇచ్చి చంద్రబాబు పేదల పెన్నిదిగా నిలిస్తే దాన్ని సెంటు భూమికి కుదించి పేదల ద్రోహిగా జగన్‌రెడ్డి నిలిచిపోయారు. ఇల్లు కాదు ఊళ్లే నిర్మిస్తామని చెప్పి మాట తప్పిన ఘన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డిది అని ఎద్దేవ చేశారు. పేదవాడికి సెంటు భూమి ఇచ్చుతాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో సేద తీరుతున్నాడని అన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో రూ.98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారని అన్నారు. రెండవ దశ పనులు ప్రారంభించి ఐదు లక్షల ఇల్లు నిర్మించి భవిష్యత్తు గృహ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం బాటలు వేసిందని తెలిపారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## చిన్న పిల్లల్లో న్యూమోనియాను అరికట్టేందుకు విశేష కృషి



**నెల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త -వైద్యం** న్యూమోనియా అరికట్టడం ద్వారా ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఐదేళ్ల లోపు పిల్లల మరణాల రేటును తగ్గించవచ్చని వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత అన్నారు. బుధవారం నెల్లూరులోని తన ఛాంబర్‌లో ఆమె వైద్యులతో కలిసి ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ముఖ్యంగా చిన్న పిల్లల్లో వచ్చే న్యూమోనియా వ్యాధిని అరికట్టేందుకు ప్రజల్లో విశేషంగా చైతన్యాన్ని నింపాలని అన్నారు. ఈనెల 12న తేదీ నుండి ఫిబ్రవరి 2026 వరకు ప్రజల్లో అనగా చిన్న పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ ఎస్‌కే ఖాదర్‌వలి, డీఐఓ డాక్టర్ ఉమామహేశ్వరి, డెమో కే.కనకరత్నం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య విద్యను ప్రైవేటీపరం చేయడం దుర్మార్గం -వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసన ర్యాలీ



**కందుకూరు నవంబర్ 12, ప్రభాతవార్త** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కందుకూరు పట్టణం లో బుధవారం వైసీపీ కందుకూరు ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గలోని వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.డాక్టర్ బాబు జగజీవన్ రామ్, స్వర్గీయ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మహాత్మాగాంధీ, డా॥ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేశారు.నివాళులు అర్పించారు.ర్యాలీగా సబ్‌కలెక్టర్‌కార్యాలయంకు వెళ్లారు.ఏవో సీతామహలక్ష్మికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు.ప్రభుత్వ రంగంలోని మెడికల్‌కాలేజీలను ప్రైవేటుపరమంటూ వ్యాపారమయం చేస్తుందని ధ్వజమెత్తారు.తన అనుచరులకు దోచిపెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. నేపథ్యంలో తమ నేత మాజీ ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ప్రైవేటీకరణను వెనక్కి తీసు కోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఇందుకు నిరసన ర్యాలీలుతోపాటు కోటి సంతకాలను సేకరి స్తున్నట్లు బుర్రా వివరించారు. ఇందులో బాగంగా కందుకూరులో చేపట్టిన ర్యాలీకి ప్రజలు బారీగా హాజరై తమ నిరసన తెలియచేసినట్లు మధుసూదన్‌యాదవ్ తెలిపారు. విద్య,వైద్యంపై జగన్మోహన్ రెడ్డి పేదలను సంక్షేమం దృష్ట్యా మాజీ సీఎం జగన్ 17 కొత్త మెడికల్ కాలేజీలను సాధించి,అందులో కొన్నికాలేజీలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు.అయినా కూటమి ప్రభుత్వం వాటిని అమ్మకానికి పెట్టడం దారుణమన్నారు. ఆరోగ్య భద్రత లేకుండా చేస్తుందన్నారు.దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని కూడా అటకెక్కించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను గవర్నర్ కు తెలియజేయునున్నామని ఆయన వివరించారు.ప్రైవేటీకరణ ఆగే వరకు ఈ సంతకాల ఉద్యమతో పాటు వివిధ విధాలుగా ప్రజా నిరసనను తెలియజేస్తూనే ఉంటామని అన్నారు.

**మైనారిటీనేత రఫీపై కక్షపూరిత చర్యలా...** పట్టణ వైసీపీ అధ్యక్షుడు ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ రఫీపై కక్షపూరిత చర్యలు మానుకోవాలని అన్నారు. బిఎస్ఎన్ఎల్ టెండర్‌ను రఫీ న్యాయబద్దంగా దక్కించుకొన్నట్లు తెలిపారు.నిబందనలమేరకు షాపులును నిర్వహించుకుంటున్న వ్యాపారులుపై అధికార పార్టీ అండదండలతో షాపులను మూయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమంలో మున్సిపాలిటీ అధికారులు ఆధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. వైసీపీలో యాక్టివ్‌గా నిలబడినందుకు వ్యక్తిగతంగా రఫీపై తప్పుడు చర్యలు తీసుకుంటున్నారని బుర్రా ఆరోపించారు.

**అవినీతికి అడ్డులేదా...** నియోజకవర్గంలో అవినీతి అనేది ఎమ్మెల్యే ఆఫీసు నుండి ప్రారంభమైందని వైసీపీ నేత బుర్రా ధ్వజమెత్తారు.ఇసుక,మట్టి, కల్తీ మద్యం,పేకాట శిబిరాల్లో కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. పేదల నోటికాడి చౌక బియ్యాన్ని మండలానికొకరని తన అనుచరులు ద్వారా బహిరంగంగా అమ్ముకుంటున్నారని విమర్శించారు.పరిపాలనా పరంగా అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆయన కూటమినేతలను ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,వలేటివారిపాలెం,కందుకూరు ఉలవపాడు,లింగసముద్రం మండల అధ్యక్షులు అనుమోలు లక్ష్మినరసింహం,ఈదర రమేష్,నన్నం పోతురాజు,నోటి వెంకటేశ్వర్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు కొత్తూరు హరికోటేశ్వరరావు,జనరల్ సెక్రెటరీ ఎం ప్రసాద్ రెడ్డి,వివిద హోదాల్లో గల వైసీపీ నేతలు రావులకొల్లు బ్రహ్మానందం,పాశం కొండయ్య, ఎక్. సుల్తాన్, ఎస్ పవన్ కుమార్, చీమల వెంకటరాజా,గేరా మనోహర్, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం, గుత్తా గోపి, సిహెచ్ రాధాకృష్ణ సోషల్ మీడియా అధ్యక్షులు కాపులూరి మధు సూదన్ మహిళా నేతలు దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంత లక్ష్మి, ధరణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రక్తదాన ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత కాటం రెడ్డి



**కావలి, నవంబర్ 12, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలో రక్తదాన ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత స్వర్గీయ కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి అని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ పేర్కొన్నారు.రెడ్ క్రాస్ భవనంలో కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి 94వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడారు రక్తం ఇవ్వాలంటే భయపడే రోజులలో ఆదినారాయణ రెడ్డి 52 సార్లు రక్తదానం చేసారని చెన్నై నగరంలోని పలు బ్లడ్ బ్యాంకులలో ఆదినారాయణ రెడ్డి ఫోటో ఉండేదని తెలియజేశారు. వారు అన్నిసార్లు రక్తదానం చేసినా ఎవరికీ గొప్పగా చెప్పుకునేవారు కాదని, సాటి మనిషిని కాపాడడానికి రక్తదానం చేయడం కనీస బాధ్యత అని మిత్రులతో చెప్పేవారని అన్నారు.వారిని అజ్ఞాత రక్తదాతగా పేర్కొనేవారని వివరించారు.

నెల్లూరు రెడ్ క్రాస్ కాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ కలికి శ్రీహరి రెడ్డి మాట్లాడారు అల్లూరు తీరప్రాంతంలోని మత్స్యకార గ్రామాలలో కలరా వ్యాధి ప్రభలి అక్కడికి ఇతరులు వెళ్లేందుకు భయపడే రోజులలో జీపులో డాక్టర్లను అక్కడికి తీసుకువెళ్లి వైద్యం చేయించారని తెలియజేశారు. కొన్ని సందర్భాలలో వ్యాధిగ్రస్తులను స్వయంగా తన భుజాలపై మోసుకువెళ్లి వైద్యసహాయం అందజేశారని తెలియజేశారు.సాధారణ ప్రజలకు తన ఖర్చుతో మద్రాసు మహానగరంలోని కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించారని పేదవారికి ఉన్నత చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించేవారని తెలియజేశారు ముఖ్యంగా మత్స్యకార కుటుంబాలకు ఆరాధ్యనీయుడుగా నిలిచారని, వారికి సహాయపడే సందర్భంలోనే తన ప్రాణాలను కోల్పోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె. హరినారపరెడ్డి,కార్యదర్శి బియస్ ప్రసాద్, సభ్యులు గాదిరెడ్డి హరనాథ్, మురళీకృష్ణ,సురేంద్ర, రమణయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న కార్మికురాలకు-ఎమ్మెల్యే చేయూత



**కొడవలూరు, నవంబర్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన పంచాయితీ కార్మికురాలు ఇటీవల ప్రమాదానికి గురై చెన్నైలో చికిత్స పొందుతుంది. మెరుగైన చికిత్స కొరకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకి మండల సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆర్థిక సహాయాన్ని నెల్లూరు నగరంలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో కొడవలూరు మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లు నాయుడు చేతుల మీదుగా కార్మికురాలు బంధువులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు షేక్ జిలాని భాష, దుంపల బాబు, గుండాలమ్మపాలెం సొసైటీ డైరెక్టర్ పంది శ్రీనివాసులు, నాయబ్ రసూల్, భాషి, జనేష్, సుకుమార్, నవీన్ కుమార్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు

**కొడవలూరు, నవంబర్ 12 ప్రభా తవార్త :** మండల కేంద్రంలోని అధిక లోడుతో విద్యుత్ సమస్య ఉన్నప్పటికీ గండవరం ఏడి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు విద్యుత్ నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగిందని కొడవలూరు విద్యుత్ శాఖ ఏఈ రాములు పేర్కొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు విద్యుత్ పొదుపుగా వాడుకున్నట్లయితే ప్రతినెల విద్యుత్ బిల్లులు తగడం జరుగుతుంది అదేవిధంగా విద్యుత్ సరఫరా అంతర్యం కలగకుండా ఉంటుందని తెలియజేశారు. గుండాలమ్మపాలెం సొసైటీ డైరెక్టర్ పంది శ్రీనివాసులు, షేక్ బాచి, పి. దాని భాయ్, షేక్ ఖాజా నవాజ్ పాల్గొన్నారు.

## పేదల మధ్య కావలి ఎమ్మెల్యే పుట్టినరోజు సంబరాలు



**కావలి, నవంబర్12, ప్రభాతవార్త:** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి జన్మదినోత్స వ వేడుకలు పేదల మధ్య కావలి బుడంగుంట 17వ వార్డు ఎస్.టి. కాలనీలో ఎమ్మెల్యే అభిమానులు బుధవారం కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.పేద ప్రజల మధ్య ఎమ్మెల్యే దగుమాటి ముందస్తు పుట్టినరోజు వేడుకలు జరగగా ఆప్రాంగణం ఉత్సాహంతో, ఆనందంతో మార్మోగిపోయింది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనను దృశ్యాలవాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఎమ్మెల్యే దగుమాటి కేక్ కట్ చేసిన అనంతరం పిల్లలతో, వృద్ధులతో కలసి ముచ్చటిస్తూ, వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో ఉన్న పేద కుటుంబాల ఇళ్ల వద్దకు వెళ్లి, వారి అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానం గొప్ప బహుమతి అన్నారు.పుట్టినరోజులు కేవలం వేడుకలు కాదు, సేవకు స్ఫూర్తి కావాలని నా జీవితం ప్రజల అభివృద్ధికే అంకితం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీవిజయ గణపతి నాగేంద్రస్వామి, శ్రీ మహాలక్ష్మమ్మ

### అమ్మవారి దేవత చతుర్బక్షు గమిళ దేవతల నూతన విగ్రహా ప్రతిష్టా మహోత్సవం



**సంగం నవంబర్ 12 ప్రభాతవార్త** సంగం మండలం పదమటిపాళెం గ్రామంలో శ్రీవిజయ గణపతి నాగేంద్రస్వామి , శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవత చతుర్బక్షు గమిళ దేవతల నూతన విగ్రహా ప్రతిష్టా మహోత్సవం ఈనెల 14 వ తేది నుండి 16 వ తేది వరకు జరగనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, కోటంరెడ్డి పద్మ తెలిపారు, పూజా కార్యక్రమాలను బ్రహ్మశ్రీ పిరాట్ల వెంకటేశ్వర్లు శర్మ,బ్రహ్మశ్రీ మల్లవరపు వెంకట శివప్రసాద్ శర్మ ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14 వ తేది శుక్రవారం ఉదయం గంగాయనము,గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశణము,రక్షాబంధనం మాతృకాపూజ, బుత్విగ్వరణం, యాగశాల, ప్రవేశం, రక్షోఘ్నము, కల శస్థాపనం,నవగ్రహ వాస్తు సర్వతో భద్రాది మండలా ఆరాధన, ఆవాహనలు,జప పారాయణ, అభిషేక,అర్చనలు, మంగళహారి, సాయింత్రం 6 గంటలకు మృత్యంగ్రహణం, అంకురారోపణం, అగ్ని ప్రతిష్ట, దీక్షా హోమం,జలాదివాసం,జప,అర్చనలు, మంగళహారతి, స్వస్తి 15 వ తేది ప్రాతఃకాల పూజ,జప పారాయణములు, ఆవాహిత,దేవతా,హోమములు, గణపతి,రుద్ర నవగ్రహ చండీ సుదర్శన మూల మంత్ర హోమములు, గ్రామోత్సవాలు సాయింత్రం మహస్నపనం,ధాన్యాధివాసం,పుష్ప శయాధివాసములు, అధివాస హోమములు,మంగళహారతి స్వస్తి, 16 వ తేది ఆదివారం ఉదయం ప్రాతః కాల పూజ,దీక్షా హోమము,ప్రతిష్టా హోమాంగ,శాంతి, పౌష్టిక మూల మం త్ర హోమములు, యంత్ర ప్రతిష్ట, బింబ కళా న్యాసము,బలి ప్రధానములు, పూర్ణాహుతి సర్వదర్శనము, ఆశీర్వచనం జరుగుతాయని తెలిపారు. 14 వ తేది అన్నదాన దాతలుగా పిడూరు శ్రీదర్‌రెడ్డి - కవిత వ్యవ హరిస్తారు. 15 వ తేది శనివారం అన్నదానం దాతలుగా రావుల ప్రసాద్- లక్ష్మీ వ్యవహరించ నున్నారు. 16 వ తేది అన్నదాన దాతలు గా కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి- సరిత వ్యవహరించనున్నారు. కార్యక్రమాలను గ్రా మస్తులు పర్యవేక్షించనున్నారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గోని స్వామి వారి కృపకు పాత్రలు కావాలని పిలుపునిచ్చారు.



## పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయం





**కోవూరు, నవంబర్ 12 ప్రభాతవార్త** : కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 2150 గృహాలు పూర్తి కావడం జరిగిందని, సొంతింటి కల సాకారం చేయడమే ఈ ప్రభుత్వ ధ్యేయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. స్థానిక ఎన్టీఆర్ లేఅవుట్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి 38 గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాల కారణంగా పేదల ఇళ్ల నిర్మాణం, ఇంటి స్థలాల మంజూరులో జాప్యం జరిగిందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం నేటి ప్రారంభోత్సవాలతో నెరవేరిందన్నారు. ఈ లేఅవుట్‌లో 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు లబ్దిదారుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 98 ఎన్టీఆర్ లేఅవుట్లలో 8160 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి , సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివన్నారు. నియోజకవర్గంలోని ఎన్టీఆర్ లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించే కార్యక్రమాన్ని వేగవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను కోరారు. గత ప్రభుత్వంలో సౌకర్యాలు లేని సొంత స్థలాల్లో లేఅవుట్లను వేసి ప్రజాధనాన్ని కొల్లగొట్టారన్నారు. గత ప్రభుత్వ పాలనలో విడవలూరు మండలం వావిళ్ల గ్రామంలో గిరిజనుల పక్కా గృహ నిర్మాణంలో కాంట్రాక్టర్లు పాల్పడ్డ మోసాన్ని ఈ సందర్భంగా ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పట్టువస్త్రాలు అందజేశారు. అంతకుముందు లేఅవుట్ నుంచి సభా స్థలి వరకు మేళతాళాలు, మంగళవాయిద్యాలు, పూల వర్షం కురిపిస్తూ గుమ్మడికాయ దిష్టి తీస్తూ వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పక్కా గృహాల లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూష, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, రమేష్ యాదవ్, ఆవుల వాసు, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ దిలీప్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుకు పని తక్కువ.. ప్రచారం ఎక్కువ





**కోవూరు, నవంబర్ 12 ప్రభాతవార్త** : ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసే పని తక్కువగా ఉంటే ప్రచారం మాత్రం కొండంతలుగా మారిందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు , మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కోవూరులో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బుధవారం జరిగిన ర్యాలీలో ప్రథమంగా ఉన్న వాటిలో కోవూరు ర్యాలీ ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కంటే ఎక్కువగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అలవికాని వాగ్దానాలు చేయడంతో రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలు చేయకుండా మెడికల్ కళాశాలలను తమ అస్మదీయులకు కట్టబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కొవిడ్ కష్ట కాలంలో కోటీశ్వరులు సైతం ఒక బెడ్ ఏర్పాటు చేయాలని కోరితే ప్రైవేట్ కళాశాలలు ససేమీరా అనే విషయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు కుతెచ్చారు. ఒక పక్క విద్య, మరో పక్క వైద్యం లక్ష్యంతో జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన కళాశాలలను చంద్రబాబు ప్రైవేట్ పరం చేసేలా చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు మాకు మెడికల్ సీటు కావాలని అడుగుతుంటే వాటిని వెనక్కి పంపిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీ-4 విధానంలో ప్రైవేట్ పరం చేయడం పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్య అన్నారు. పేద పిల్లల భవిష్యత్తుతో ఈ ముఖ్యమంత్రి రాజకీయాలు ఆడడం మంచి పద్ధతి కాదన్నారు. నారా వారి సామ్రాజ్యాన్ని పెంచుకునేందుకే ప్రభుత్వ సంపదను ప్రైవేట్ చేతిలో పెడుతున్నారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉన్న సమయంలో ప్రతి పేద విద్యార్థికి వైద్య విద్య అందాలనే ధ్యేయంతో ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కళాశాల ఏర్పాటుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి దానిని చెరిపివేయాలంటున్నారు. పేద విద్యార్థుల హక్కు కోసం వైసీపీ పోరాటం ఆపేదే లేదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు, తదితరులు ప్రసంగించారు. స్థానిక బజార్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ స్థాయిలో నిర్వహించిన ఈ ర్యాలీలో నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ విజయవంతంగా పాల్గొనడంతో వైసీపీ శ్రేణుల్లో జోష్ బయలుదేరింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సీహెచ్ శేషగిరి, వైసీపీ యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, మావులూరు శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, తదితరులు ఉన్నారు.

## టిడిపి మండల కన్వీనర్ గా రఘురాంరెడ్డి



**కలువాయి నవంబర్ 12 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ నూతన మండల అధ్యక్షులుగా చల్లా రఘురాంరెడ్డిని నియ మిస్తు బుధవారం అధికారికంగా ప్రకటించారు. అధ్యక్షునితోపాటు మండలంలోని బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు వెంకటగిరిలోని శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారినికి హాజరైయ్యారు. ఈకార్య క్రమంలో టిడపినాయకులు పెద్దఎత్తు తరలి వెళ్లారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహణ



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 12, ప్రభాతవార్త**: 14 నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. నగరంలోని రేబాల వారి వీధిలో ఉన్నటువంటి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ వారోత్సవాల సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా సాధికారతపై చర్చా గోష్టి తదితర కార్యక్రమాలతో పాటు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజాతో కలసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

## రాష్ట్ర రెవెన్యూ క్రీడల్లో సత్తా చాటిన జిల్లా రెవిన్యూ ఉద్యోగులకు కలెక్టర్ అభినందనలు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 12, ప్రభాతవార్త** 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ స్పోర్ట్ 2025 కు సంబంధించి, అనంతపురం జిల్లా నుండి రాష్ట్ర రెవిన్యూ క్రీడలును విజయవంతంగా ముగించుకున్న నెల్లూరు రెవిన్యూ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను, రెవెన్యూ ఉద్యోగులు అభినంద నలు తెలిపారు. తమకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పాల్గొన్న 26 జిల్లాలు, సిసిఎల్‌ను కలిపి 27 యూనిట్లలో నెల్లూరు జిల్లా తనస్థానాన్ని 6వ స్థానంలో నిలబెట్టుకున్న సందర్భంగా నెల్లూరు జిల్లా రెవిన్యూ ఉద్యోగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ విజయ్ కుమార్‌ని, కలెక్టరేట్ ఏఓ టీ.విజయ్ కుమార్‌ని కలవడం జరిగింది.

## పేదల కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక వరం



**వింజమూరు, నవంబర్ 12, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గంలోని అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరంలా సహాయపడుతుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 83 మందికి 80 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఎల్లప్పుడూ భావిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునేందుకు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబానికి ఈ సహాయనిధి బలంగా తోడవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, కటకం ప్రసన్న, తిరుపతాచారి ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేతలు





**కోవూరు, నవంబర్ 12 ప్రభాతవార్త** : అంకితభావం కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని కళ్యాణ మండపంలో బుధవారం కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ నాయకుల ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవమే లక్ష్యంగా సమాజ సేవ కోసం అన్న స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీకి పునాదులు వేశారన్నారు. నాటి నుంచి నేటి వరకు అంకిత భావం కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమన్నారు. అధినేత, ఓటరు మధ్య కార్యకర్తలే వారధులని, పదవులు అనేది కార్యకర్త సమర్థతకు దక్కిన గుర్తింపు అన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల కోసం పనిచేసి భవిష్యత్తులో నాయకులుగా రాణించాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. మహానేత దివంగత ఎన్టీఆర్ అస్మీయ ఆశీర్వాదాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యువనేత విద్యాశాఖ మంత్రి లోకేష్ కప్రేరణతో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లడంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు కీలకపాత్ర పోషించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇకపై వారానికి ఒక రోజు పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వమిస్తామని నేతలు, కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వారానికి ఒక రోజు నాయకులు పార్టీ కోసం కేటాయించాలని, గ్రామ పరిధిలో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కష్ట పడుతున్న చంద్రబాబు నాయుడుని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డితో కలిసి పతాకావిష్కరణ చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజ, నియోజకవర్గ పరిశీలకులు పుల్లారెడ్డి, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు , టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, వీరేంద్రనాయుడు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పూండ్ల అచ్యుత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేను, అజీజ్‌ను భారీ పూలమాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారిచే ప్రమాణస్వీకారం చేయించారు.

## ముగిసిన జిల్లాస్థాయి సివిల్ ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపికలు



**నెల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త-విద్య** : గత రెండు రోజులుగా నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సివిల్ సర్వీస్ ఉద్యోగుల క్రీడాపోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడా జట్ల ఎంపికలు బుధవారంతో ముగిసాయి.తోలిరోజు ఉద్యో గులకు అథ్లెటిక్స్,బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్,కబడ్డీ, లాన్ టెన్నిస్ వంటి క్రీడల్లో పోటీలు నిర్వహించారు. బుధవారం సిమ్మింగ్, ఖోఖో, టేబుల్ టెన్నిస్, హాకీ, వాలీబాల్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్,యోగా మ్యూజిక్, డ్యాన్స్, షార్ట్ ప్లే వంటి వాటిలో పోటీలు నిర్వహించిచారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేశారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాజట్లు 19నుండి 22వరకు విజయవాడ, గుంటూరుల్లో జరిగే రాష్ట్రస్థాయిపోటీల్లో పాల్గొనసున్నారు.

## రాపూరు మండల టిడిపి ఆధ్యక్షునిగా చెన్ను అశోక్ రెడ్డి ప్రమాణస్వీకారం



**రాపూరు,నవంబరు12ప్రభాతవార్త** రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా దివంగత రాపూరు మండల ప్రజాపరిషత్ ఆధ్యక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డి తనయుడు చెన్ను అశోక్ రెడ్డి బుదవారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. వెంకటగిరిలోని ఎస్.ఆర్ కళ్యాణ మండపంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆధ్యక్షతన నిర్వహించిన నియోజ కవర్గంలోని అరు మండలాల నూతన అధ్యక్షులు,క్లస్టర్ ఇన్‌చార్జలు, బూత్ కమిటీలు, గ్రామ కమిటీల ప్రమాణా స్వీకారోత్సవంలో ఆయన రాపూరు మండల నూతన పార్టీ ఆధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా నియమితులైన చెన్ను అశోక్ రెడ్డికి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ స్వీట్ తినిపించి అభినందించారు. జిల్లా డిసియంఎస్ ఛైర్మన్ గంగోడి నాగేశ్వర రావు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. రాపూరు మండలానికి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు, చెన్ను అభిమానులు అశోక్ రెడ్డికి శాలువాలు కప్పి బోకేలు అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, పార్టీ నాయ కులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గండపనేని మధు నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శులు పఠాన్ ఛాన్ బాషా, తాటి శ్రీనివాసులు, షేక్ ఆర్షాద్,కార్యదర్శిలు పిల్లకదుపు నరేంద్ర, చిలువూరి రమణమ్మ, కూనిపోగు కన్నయ్య, మాజీ యంపీపీలు ఇసళ్ళ సూర్యప్రకాష్, కానగల పెంచలయ్య, తూమయి,అకిలివలస గ్రామాల సర్పంచ్‌లు పైడిపూల చంద్రమోహన్, చెన్ను పెంచల రెడ్డి, జనసేన నాయకులు కోండాపురం కస్తూరి, అంకయ్య, పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## పేదల సొమ్ము దోచేశారు, వైసీపీ పాలన ప్రజలకు శాపం

### - ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి ఫైర్



**కావలి,నవంబర్ 12, ప్రభాతవార్త:** వైసిపి పాలనలో పేద ప్రజల సొమ్మును దోచేశారని వైసీపీ పాలన అంతా ప్రజలకు శాపంగా మారిందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం 17 వ వార్డు ఎస్టీ కాలనీ నందు పేదలకు కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పటాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడారు కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని రెండుసార్లు కావలి నియోజకవర్గం ప్రజలు గెలిపించుకోవడం జరిగిందని ఇది పేదలకు వేసిన శిక్ష అని తెలియజేశారు. గత వైసిపి పాలకులు పేదల కాలనీలకు అందాల్సిన వసతులన్నీ పక్కన పెట్టి, రికార్డుల్లో పనులు పూర్తి చేసినట్లుగా చూపించి నిధులు నొక్కేశారని ధ్వజమెత్తారు.టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పురోగతి సాధిస్తోందని తెలియజేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు స్వాగతం పలుకుతున్నాయని తెలియజేశారు.వైసీపీ పాలనలో ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని తెలియజేశారు. నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు ఇచ్చారని దుయ్యబట్టారు.ఇకపై పేదలకు అలాంటి కష్టాలు ఉండబోవని భరోసా ఇవ్వడం జరిగింది.ఇళ్ళు కట్టుకునే సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులతో పాటు బుడంగుంట ఎస్టీ కాలనీలో ఇల్లు లబ్ధిదారులకు ప్రతి ఇంటికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తానని ప్రకటించారు. ఎస్సీ,ఎస్టీ, గిరిజన కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టి,కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.కావలి పట్టణాభివృద్ధి కోసం 32 కోట్లు, డ్రింకింగ్ వాటర్ సప్లయ్ కోసం 43 కోట్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం 40 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి వద్ద ప్రపోజల్స్ పెట్టామన్నారు తెలియజేశారు.నిధులు మంజూరు కాగానే కావలి పట్టణ రూపురేఖలు మార్చే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, హౌసింగ్, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## నేడు రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు నెల్లూరు రాక



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు 13, 14 తేదీలలో రెండు రోజుల పాటు జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీడీఎస్ షాప్స్, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం అమలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలు తనిఖీ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకంపై సమీక్ష, తదితర కార్యక్రమాల్లో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## నూతన వరుడు గౌతమ్ ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, నవంబర్12, ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకులు,కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు,ధనలక్ష్మి దంపతుల కుమారుడు గౌతమ్ నలుగు కార్యక్రమం కావలి పట్టణంలోని గాయత్రి నగర్ లోని వారి నివాసం నందు బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ నలుగు కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నూతన వరుడు గౌతమ్ ను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ పరిశీలకులు దొడ్డ సుబ్బారెడ్డి,టిడిపి నేతలు. దగుమాటి మాల్యాద్రి రెడ్డి, కండ్లగుంట మధుబాబు నాయుడు,గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి,అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త,తట్టపర్తి రమేష్, బుర్ర శ్రీధర్ రెడ్డి,అలహార్, ఆంజనేయులు,తదితరులు పాల్గొని నూతన వరుడు గౌతమ్ ని ఆశీర్వదించడం జరిగింది.

## మర్లపూడిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**సైదాపురం, నవంబర్ 12, ప్రభాతవార్త** మం డల పరిధిలోని మర్లపూడి గ్రామ రైతు సేవ కేంద్రం పరిధిలో మండల వ్యవసాయ శాఖా ధికారిణి హైమావతి బుధవారం పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె రైతులు వేసిన నిమ్మ పంటలను ఆమె పరిశీలించి తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. యూరియా వాడకంపై వచ్చే నష్టాలను రైతులకు వివరించారు. హార్టికల్చర్ అసిస్టెంట్ మదన్, రైతులు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తా : నగర అధ్యక్షులు గుత్తా



**బుచ్చి నవంబర్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన గుత్తా శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలుతెలిపారు. పార్టీ అభ్యున్నతికి శక్తి వంచనలే కుండా కృషి చేస్తానని అన్నారు. రానున్న స్దానిక ఎన్నికలలో పార్టీ విజ యానికి పూర్తిస్దాయిలో కృషిచేస్తానని అన్నారు తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు,గుత్తాఅభిమానులుఆయనను అభినందించారు

## ప్రపంచ న్యూమోనియా దినోత్సవం

### - న్యూమోనియా నివారణ మన చేతుల్లోనే అంటున్నారు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు



**నెల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త - వైద్యం** ప్రతి సంవత్సరంనవంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ న్యూమోనియా దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ఉద్దేశం.. న్యూమోనియా వ్యాధి తీవ్రత,నివారణ ముందస్తు చికిత్స అవసరంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, న్యూమోనియా అనేది ఊపిరితిత్తులలో బ్యాక్టీరియా, వైర్ లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కలిగే శ్వాసకోశ వ్యాధి. ఇది ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడేవారికి ప్రాణాపాయంగా మారే అవకాశం ఉంటుంది.

**న్యూమోనియా లక్షణాలు:** అధిక జ్వరం, దగ్గు, శ్వాస, తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో నొప్పి , అలసట, ఈ లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం,సమయానికి వైద్య పరీక్షలు చేయించు కోవడం అత్యంత ముఖ్యమైంది. సాధారణంగా ఈ వ్యాధి వ్యాక్సినేషన్, శుభ్రమైన వాతారవణం, సరైన పోషకాహారం శ్రద్ధతో నివారించవచ్చు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ యూనిట్‌లో ప్రతి సంవత్సరం న్యూమోనియా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ఉచిత శ్వాసకోశ పరీక్షలు, వైద్య సలహాలు అందజేయబడు తున్నాయి. మా వైద్యనిపుణులు బృందం శ్వాసకోస సంబంధిత వ్యాధుల నిర్ధారణ చికిత్స, నివారణలో అత్యాధునిక సదుపాయాలను ఉపయోగిస్తోంది. డాక్టర్ జీఎల్ సుస్మిత శ్వాసకోస వ్యాధుల నిపుణులు, మెడికవర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ న్యూమోనియా ఒక సాధారమైనదే అయినా నిర్లక్ష్యంగా వదిలేస్తే ప్రాణాపాయ పరిస్థితులకు దారి తీస్తుంది. వ్యాక్సిన్ తీసుకోవడం, శ్వాసకోశ ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం, మొదటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ఎంతో ముఖ్యం. న్యూమోనియా పై అవగాహన పెంపొందించడం అంటే కేవలం రోగాన్ని నివారించడం మాత్రమే కాదు. సమాజంలోని ప్రతి వ్యక్తి శ్వాస ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా. ఈ ప్రపంచ న్యూమోనియా దినోత్సవం సందర్భంగా మనం మన ఊపిరి తిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకునే సంకల్పంతో ముందుకు సాగుదాం.